సర్పంచ్ చొరవతో ఎట్టకేలకు రోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: మండలంలోని కితలంగి పంచాయితీ పరిధిలోనున్న కినంగూడ,పాడల్ పుట్, కుమార గొంది గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక దశాబ్దాల కాలం నుండి ఆయా గ్రామాల గిరిజనులు రవాణా సౌకర్యాలు కొరకు ఇబ్బందులు ఎదుర్కొంటునే ఉన్నారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన అంబులెన్స్ వచ్చే సౌకర్యం కూడా లేకపోవడంతో వ్యాధుల బారిన పడ్డ వ్యక్తులను వైద్య చికిత్స లు అందించాలంటే డోలి మోతే ఆ మూడు గ్రామాల గిరిజను ల పరిస్థితి. అదేవిధంగా ఆయా గ్రామ గిరిజనులు పండించిన వివిధ అపరాలు, కాయగూరలు పంటలను విక్రయించాలన్న ఎంతో యాయ్యా ప్రాయశాలతో కూడిన ప్రయాణం చేయాల్సి ఉండేది. ప్రస్తుత సర్పంచ్ ఒరబోయిన. సుబ్బారావు ప్రత్యేక చొరవతో ఆయా గ్రామాలకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల గిరిజన వాసులకు రవాణా కష్టాలు తీర ను న్నట్లు గిరిజనలు ఆకాంక్షిస్తున్నారు. అదేవిధంగా తమ గ్రామాలకు రోడ్డు మంజూరు కొరకు ప్రత్యేక చొరవ చూపుతున్న తన పర్యవేక్షణలోనే రోడ్డు నిర్మాణ పనులు చేయిస్తున్న సర్పంచ్కు రుణపడి ఉంటామని గిరిజనులు అభినందించారు.

మాదక ద్రవ్యాల భూతాన్ని తరిమికొడదాం... మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

అల్లూరి జిల్లాను గంజాయి రహిత జిల్లాగా మార్చుకుందాం
ఏఎస్‌పి ప్రతాప్ శివకిషోర్

విశాలాంధ్ర-చింతపల్లి : మాదకద్రవ్యాల (డ్రగ్స్) భూతాన్ని తరిమికొట్టి మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దామని చింతపల్లి డివిజన్ అదనపు ఎస్పీ కే.ప్రతాప్ శివకిషోర్ అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సీఐ రమేష్, ఎస్సై వెంకటరమణ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిఐ యామల రాజు ల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల, గిరిజన సంక్షేమ బాలుర-2, గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులతో కలిసి బుధవారం పాత బస్టాండ్ కూడలి నుండి సంత బయలు మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు యువత మేలుకో...భవిత మలచుకో... మాదకద్రవ్యాలను ను వదులుకో... మత్తుకు బానిస కావొద్దు. కన్నవాళ్ళకు కడుపు కోతను మిగల్చవద్దు అంటూ నినాదాలు చేస్తే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతీ యువకులు విద్యపై శ్రద్ధ పెట్టి విద్యను అభ్యసిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. మారుమూల గిరి గ్రామాలలో ఎవరైనా గంజాయి సాగు చేపట్టకుండా రేపటి భావితరాల భవిత కోసం విద్యావంతులైన విద్యార్థులే అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మైదాన ప్రాంతాలకు చెందిన కొంతమంది ఆకతాయిల మాటలు నమ్మి గంజాయి సాగుతో పాటు క్రయవిక్రయాలు చేపట్టి రవాణా సమయంలో పోలీసులకు పట్టుబడి జైలు పాలు కావద్దని సూచించారు. మైదాన ప్రాంత గంజాయి అక్రమార్కుల మాయమాటలకు మోసపోయి ఎంతోమంది గిరిజనులు మన్య ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి గంజాయి తరలించి పోలీసులకు పట్టుబడి ఏళ్ల తరబడి ఖైదీలుగా జైల్లలో శిక్ష అనుభవిస్తున్నారని, ఆ కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి తలెత్తుతుందని ఆయన గుర్తు చేశారు. గిరిజన విద్యార్థిని, విద్యార్థులు విద్యను అభ్యసించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందడంతో పాటు గిరి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. మారుమూల గిరి గ్రామాల నుంచి మైదాన ప్రాంతాలకు అక్రమంగా గంజాయి రవాణా తో పాటు మారుమూల గిరి గ్రామాలలో గంజాయి సాగు చేపడితే 9381123100 నెంబర్ కి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయభారతి, వైస్ ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస్ పాత్రుడు, గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రామేశ్వరం, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోవిందు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కళాశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

ఉత్తమ విద్యను అభ్యసించండి
యువతకు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్రశేఖర్ పిలుపు

విశాలాంధ్ర-అరకులోయ: చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉత్తమ విద్యను అభ్యసిస్తే ఉన్న భవిష్యత్ లభిస్తుందని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ రుద్ర శేఖర్ యువతకు పిలుపునిచ్చారు. బుధవారం అరకులోయ పట్టణ కేంద్రంలో జరిగిన మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవంలో విద్యార్థుని విద్యార్థులతో ర్యాలీలో పాల్గొన్న ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మాదక ద్రవ్యాల,మత్తు పదార్థాలు, గంజాయి, నాటు సారా, ఖైని గుట్కా పాన్ పరాక్ వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఆయన యువతకు పిలుపునిచ్చారు. చెడు అలవాట్లతో బంగారు భవిష్యత్ నాశనమే కావడమే కాకుండా సమాజంలో గౌరవంగా బ్రతకలేని పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. మంచి విద్యతోనే మెరుగైన భవిష్యత్ ఉంటుందని పట్టుదలతో ప్రతి విద్యార్థిని విద్యార్థులు చదువే ధ్యేయంగా ఉన్నత స్థాయి లక్ష్యంగా, సంకల్పం తీసుకొని ముందుకు సాగాలని తదుపరి తల్లిదండ్రులకు సమాజానికి గొప్ప పేరు తీసుకురావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. విద్యార్థిని విద్యార్థుల తీరు పైన దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని అటువంటి విద్యార్థిని విద్యార్థులు దేశ భవిష్యత్తుని గుర్తు ఎరిగి, మంచి నడవడికతో క్రమశిక్షణతో అభ్యాసిస్తూ ఉన్నత స్థాయిలకు వెళ్లాలని ఆయన కోరారు. దేశ భవిష్యతే కాకుండా మన సమాజాభివృద్ధి కోసం కూడా పాటు పడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని, దీని దృష్టిలో పెట్టుకొని గురువులు, పెద్దలు చెప్పిన మాటలను ఎప్పటికప్పుడు నెమరు వేసుకుంటూ విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్ అందాకారంగా కనిపిస్తున్న నేటి తరుణంలో భవిష్యత్ వెలు చూడాలంటే విద్యార్థులే దిక్సూచి అని నమ్ముతున్నారని ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి విద్యార్థిని, విద్యార్థి ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పోలీస్ శాఖ నిర్వహించిన ఈ ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులతో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఎస్సై ఆర్ సంతోష్, పోలీస్ సిబ్బందితోపాటు పలు కళాశాల, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల ద్వారానే గిరి గ్రామాల అభివృద్ధి

ఉపాధి హామీ పనులలో నేను సైతం అంటున్న ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సత్తిబాబు

విశాలాంధ్ర-చింతపల్లి : ఉపాధి హామీ పనుల ద్వారానే గిరి గ్రామాలు అభివృద్ధికి నోచు కుంటున్నాయని సిపిఐ పార్టీకి చెందిన ఎర్రబొమ్మల ఎంపీటీసీ సభ్యుడు సెగ్గే సత్తిబాబు అన్నారు. ఆ పంచాయతీలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులలో కార్మికులతో పాటు నేను సైతం అంటూ అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మన్య ప్రాంతానికి వరమన్నారు. స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు కావస్తున్నప్పటికీ మన్య ప్రాంతం అభివృద్ధిలో ముందడుగు వేయలేక పోతుందన్నారు. అధికారంలోకి వచ్చిన పార్టీలన్నీ తమ పబ్బం గడుపుకునేందుకే ప్రయత్నిస్తున్నాయి తప్ప మన్య ప్రాంత అభివృద్ధికి చేసిన మేలు ఏమీ లేదన్నారు. గిరి గ్రామాలు అంతో ఇంతో అభివృద్ధి చెందుతున్నాయి అంటే గ్రామీణ ఉపాధి హామీ పథకం పుణ్యమేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఉపాధి లభించడమే గాక గ్రామాలు సైతం అభివృద్ధికి నోచుకుంటున్నాయని వలసలు కూడా తగ్గుముఖం పట్టేందుకు ఈ పథకం ఎంతగానో దోహద పడిందన్నారు.

గంజాయి సాగు వద్దు... బంగారు భవిష్యత్తు ముద్దు

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : గంజాయి సాగుకు తావివ్వకుండా బంగారు భవిష్యత్తుకై గిరి యువత ముందుకు సాగాలని స్థానిక ఎస్సై సంతోష్ కుమార్ గిరి యువతకు సూచించారు. బుధవారం ఇక్కడి మండలంలో కించుమండ, దుంబ్రిగూడ కేంద్రాల్లో యువతి యువకులతో పరివర్తన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి మద్యం డ్రగ్స్ వంటి వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. గంజాయి సాగు వద్దు... బంగారు భవిష్యత్తు ముద్దు... అన్నా నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

నైరుతి రుతుపవనాల ప్రభావంతో మన్యంలో విస్తారంగా వర్షాలు

విశాలాంధ్ర-చింతపల్లి : నైరుతి రుతుపవనాల ప్రభావంతో మన్యంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. నిన్న మొన్నటి వరకు ఆకాశం మేఘావృతమై ఉన్నప్పటికీ వేసవి తాపంతో ఉక్క పోతతో ఉక్కిరిబిక్కిరి అయిన మన్య ప్రాంత వాసులకు నైరుతి రుతుపవనాల కారణంగా గడచిన రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఉపశమనం కలిగింది. మన్యంలో రహదారి విస్తరణ పేరుతో వృక్ష సంపదకు చేటు కలగడంతో ఈ ఏడాది మన్య ప్రాంతంలోనూ ఎండలు మెండుగా కాసాయి. వృక్ష సంపద తగ్గిపోవడంతో మన్య ప్రాంతంలో వర్ష పాతం తగ్గుముఖం పట్టింది అని భావిస్తున్న తరుణంలో నైరుతి రుతుపవనాలు వేగంగా కదలడంతో గడచిన రెండు రోజులుగా మన్య ప్రాంతంలోనూ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ వర్షాలు వ్యవసాయానికి అనుకూలమని గిరి రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పెట్రోల్ బంక్ లీజుకు దరఖాస్తులు ఆహ్వానం

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్

విశాలాంధ్ర-పాడేరు : పాడేరు ఐటీడీఏ పరిధిలోని కొయ్యూరు మండలం, పిట్టా చలం గ్రామంలో నెలకొల్పిన హెచ్.పి.సి.ఎల్.పెట్రోలు పంపుల నిర్వహణ కొరకు గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ), పాడేరు పరిదిలో గల స్థానిక గిరిజనులు అయి తప్పనిసరిగా డిగ్రి అర్హత పొందిన,యువతి,యువకులు ధరఖాస్తు చేసుకోవచ్చు. పెట్రోల్ బంక్ నిర్వహణకు ఎంపిక కాబడిన అభ్యర్థి రెండు సంవత్సర కాల వ్యవధి వరకు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ),పాడేరు మరియు ఎంపిక కాబడిన అభ్యర్థి మధ్య లీజు ఒప్పందం ఉంటుందన్నారు. లీజుదారుడు పూర్తిగా నిర్వహణ కొరకు పెట్టుబడి స్వయంగా సమకూర్చుకోవాలని చెప్పారు.ముందుగా సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ),పాడేరు వారికి ఏక మొత్తం డిపాజిట్ మొత్తం రూ. 5,00,000/- (రూ. ఐదు లక్షలు) చెల్లించాలను అన్నారు. అదేవిధంగా ప్రతి నెల అద్దె నిమిత్తం ఐ.టి.డి.ఎ, పాడేరు వారికీ మొదటి సంవత్సరం నెలకు అద్దె రూ. 50,000/, రెండోవ సంవత్సరం నెలకు అద్దె రూ. 75,000/- అద్దె నిమిత్తం చేలించి పెట్రోలు బంక్ నిర్వహణ చేసుకోవలసి ఉంటుందన్నారు.అలాగే ధరఖాస్తు చేసుకొనే అభ్యర్థి ధరఖాస్తుతోపాటు రూ.1,00,000/- (ఒక్క లక్ష రూపాయలు)బ్యాంకు డిమాండ్ డ్రాఫుట్ (డిడి) అందజేయాలన్నారు. ఎంపిక ప్రక్రియ పూర్తి అయిన వెంటనే ఎంపిక కానీ అభ్యర్థి యొక్క డిమాండ్ డ్రాఫుట్ (డిడి) తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. పైన తెలిపిన అర్హతలు కలిగి పైన తెలిపిన ఆర్థిక ఒప్పందలకు అంగీకరించిన అభ్యర్థులు 25.06.2024 నుండి 05.07.2024 సాయంత్రం 5 గంటల వరకు ధరఖాస్తు చేసుకోవచ్చు అభ్యర్థుల ఎంపిక 08.07.2024న లాటరీ పద్ధతి లో ఎంపిక చేయబడు నని చెప్పారు. ధరఖాస్తులు సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ(ఐ.టి.డి.ఎ),పాడేరు నందు సమర్పించాలని పేర్కొన్నారు. ఇతర వివరాలు కొరకు 9440972048 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని స్పష్టం చేశారు.

మంత్రి లోకేష్‌కు వీరేష్ చంద్రదేవ్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కురుపాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నివాసంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. ఈసందర్భంగా కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విజయం , ఎన్నికలు నిర్వహణ పై మంత్రి నారా లోకేష్ వీరేష్ చంద్ర దేవ్ పనితీరును అభినందించారు.అనంతరం కురుపాం నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం, అభివృద్ధి కి మంత్రి లోకేష్ సహాయం సహకారం ఎల్లప్పుడూ ఉండాలని కోరుతూ పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్ళారు.

ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో దోపిడిని అరికట్టాలి

డీఈఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లాలోని ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో జరుగు తున్న దోపిడీని అరికట్టాలని పార్వతీపురం జిల్లా ఎ.ఐ.ఎస్.ఎఫ్.నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రవి కుమార్ మాట్లాడుతూ స్థానిక జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో బుక్స్ మరియు యూనిఫామ్ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.అనేక విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిర్దేశించిన ఫీజు పట్టికను బేకాతర చేస్తూ ఇష్టానుసారంగా ఫీజు దోపిడి పాల్పడుతున్నారు.అనేక విద్యాసంస్థల్లో నోటీసు బోర్డులో కూడా లేకపోవడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రభుత్వ నిబంధనలు బేకాతర చేస్తున్న విద్యాసంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరికృష్ణ, మణికుమార్ పాల్గొన్నారు.

పట్టణ సిఐ వాసునాయుడుకు ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : ఇటీవల జరిగిన సాత్విక ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు సక్రమంగా నిర్వహించిన టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసు నాయుడుకు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికలలో 144 సెక్షన్ అమలు చేసినప్పుడు నుంచి తిరిగి ఎన్నికల కోడ్ తీసేవరకు సాలూరు పట్టణంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా శాంతిభద్రలతో ఎన్నికలు సజావుగా వారి సిబ్బందితో నిర్వహించారు. మంగళవారం నాడు పార్వతీపురం జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వాసు నాయుడు ప్రశంసా పత్రాం తో అభినందనలు తెలిపారు. అలాగే పట్టణ ఎస్సైలు సీతారాం,వెంకట సురేష్, కూడా ప్రశంసా పత్రాలు అందజేశారు.

అల్లువాడ రక్షిత మంచినీటి పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి

విశాలాంధ్ర-కురుపాం : జియ్యమ్మవలస మండలం, అల్లువాడ గ్రామ పంచాయితీలో కొత్తగా నిర్మించిన వాటర్ ట్యాంక్ ను కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం ప్రారంభించారు . ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దశలవారీగా సమస్యలు పరిష్కారమవుతాయని తెలిపారు. అనంతరం జియ్యమ్మవలస మండల పరిషత్ సర్వసభ్య సమావేశం బొంగు సురేష్ ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దత్తి లక్ష్మణరావు , అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, వైస్ ఎంపీపీ బిడ్డిక నరేష్ మరియు మండలంలో వివిధ హెూదాలో ఉన్న అధికారులు, సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ఎంపిటిసిలు, తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అపరిశుభ్రతపై కలెక్టర్ ఆగ్రహం

విశాలాంధ్ర-పాలకొండ : అపరిశుభ్రతపై పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ కమిషనర్ సర్వేశ్వరరావుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు బుధవారం పట్టణంలో పలు ప్రాంతాలను పరిశీలన చేశారు.ప్రధానంగా పట్టణ పరిధిలో పారిశుధ్య నిర్వహణపై అసాహనం వ్యక్తం చేశారు కలెక్టర్ పర్యటనకు వచ్చిన సందర్భంగా పట్టణవాసులు కలెక్టర్ దృష్టికి పట్టణసమస్యలను తీసుకొని వెళ్లారు ఈ సందర్భంగా కలెక్టర్ కమిషనర్ తో మాట్లాడుతూ గత మే నెలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ ఎందుకు అలసత్వం జరిగింది అని ప్రశ్నించారు అంటువ్యాధులు ప్రబలకుండా కాలువాల్లో పూడికతీతలు,పరిశుభ్రమైన మంచినీరు ప్రజలకు అందించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఎందుకు పాటించలేదని,అలాగే వీధి దీపాల నిర్వహణ హస్తవ్యస్తంగా ఉందని ప్రజలు చెప్తుంటే మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు,పట్టణంలో పారిశుధ్య నిర్వహణపనులు యుద్ధ ప్రాతిపదికన చేయాలని ఆదేశించారు ఈ పర్యటనలో కలెక్టర్‌తో పాటు నగర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాలో డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా కృషి చేద్దాం : మన్యంజిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

విశాలాంధ్ర-పార్వతీపురం : యువతపై మాదకద్రవ్యాల ప్రభావం పడకుండా అరికడదామని, జిల్లాలో డ్రగ్స్ నియంత్రణ లక్ష్యమని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) విని యోగం, వాటి దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీనీ ప్రారంభిచారు. ఈర్యాలీనీ పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మెయిన్ రోడ్ గుండా ఎస్బిఐ బ్యాంక్ వరకు నిర్వహించారు. జిల్లాలో మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి జిల్లా అంతట అవగాహన ర్యాలీలు నిర్వహించామన్నారు. జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అన్ని స్కూళు మరియు కాలేజీల వద్ద ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు జిల్లా అంతట ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల(డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలను గురించి అవగాహన కలిగించడం జరిగినదన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కృంగదీసే మాదక ద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు. ప్రతీఏటా జూన్ 26న మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించు కుంటున్నామన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగించిన వారి గురించి సమాచారం ఇచ్చి డ్రగ్స్ నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగించినవారిపై చట్ట ప్రకారం కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈఅవగాహన ర్యాలీలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ డా ఓ. దిలీప్ కిరణ్, ఏ ఎస్పీ సునీల్ షరోన్ పార్వతీపురం పట్టణ సి.ఐ., పి.వి.వి.ఎస్.ఎన్.కృష్ణారావు , పార్వతీపురం పట్టణ ఎస్ఐ బి. రవీంద్ర రాజు ఇతర అధికారులు, సిబ్బంది మరియు కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విస్తృతంగా పారిశుద్ధ్య డ్రైవ్‌లు నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-పాలకొండ/గరుగుబిల్లి : ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా గ్రామపంచా యతీల్లో విస్తృతంగా పారిశు ద్ధ్య పనులు నిర్వహించాలని పార్వతీపురం మన్యం కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను బుధవారం పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలోని తాగునీటి కొళాయిలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లా డుతూ మురుగు కాలువల్లో నీరు పారే విధంగా కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించాలన్నారు. చేతి పంపు కొలాయిల వద్ద, మురుగు కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా లార్వా నిర్మూలనకు క్లోరినేషన్ పిచికారి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పనులు చేపట్టాలన్నారు. నీరు కలుషితం కాకుండా మంచినీటి సరఫరా పైపులు పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామంలో జల జీవన్ మిషన్ క్రింద ఏర్పాటు చేసిన ఇంటింటికీ తాగునీరు కొలాయిలు ప్రజలకు సరిపడా తాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో పైల సూర్యనారాయణ, ఈఓపిఆర్డి ఎల్.గోపాలరావు, పంచాయితీ కార్యదర్శి సూరు శ్రీనివాసరావు, గ్రామ రెవెన్యూ అధికారి తాతా రవికుమార్, తదితరులు పాల్గొ న్నారు.

స్టాప్ డయేరియా డ్రైవ్‌లు : గ్రామాల్లో డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పాలకొండ పట్టణం నీలమ్మ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. చిన్నారులకు చేతులు పరిశుభ్రంగా కడుక్కోనే విధానాన్ని అవగాహనతోపాటు అలవరచాలని అన్నారు. చిన్నారులతో మాట్లాడి చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో అడిగి వారిలోని అవగాహనను పరీక్షించారు. అంగన్వాడీ కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్, ఫోలిక్ యాసిడ్ వంటి మాత్రలను నిల్వ ఉంచాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి సింహాచలంను ఆదేశించారు. డయేరియా వంటి కేసులు నమోదు అయ్యాయా అనే విషయాలను ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రం నిర్వహణ పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో వైద్య అధికారులు శిబిరాలు నిర్వహించి అనుమానిత లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలు పరీక్షించి డయేరియా నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె. వరహార్, ఎంపిడిఓ సూర్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

చేయూత డబ్బులు వెంటనే ఖాతాలో వెయ్యాలి

కలెక్టరేట్ వద్ద మహిళలు ధర్నా
జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందచేత

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : మహిళలందరి ఖాతాల్లో జగనన్న చేయూత నాలుగో విడత డబ్బులు మొత్తం వారి ఖాతాలలో వెంటనే జమ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వై. మన్మథరావు, కోశాధికారి గొర్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. బుధవారం చేయూత బాధిత మహిళందరూ పార్వతీపురం సుందరయ్య భవనం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుండి కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీగా చేరుకొని బయట నిరసన చేపట్టారు. అనంతరం సీఐటీయూ నాయకులు, మహిళలు జెసి శోబితకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వం 45 సంవత్సరాలు దాటిన మహిళలకు ఐదు సంవత్సరాల పాటు చేయూత పథకం కింద 18,700 రూపాయిలు బ్యాంకు ఖాతాల్లో వేసిందని, ఈ సంవత్సరం చివరి సంవత్సరంలో 18,700 రూపాయిలు మహిళల బ్యాంకు ఖాతాల్లో వేయడానికి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కినా ఎన్నికల నిబంధనలు అమల్లో ఉన్నందున్న, తరువాత ఎన్నికల కమిషన్ హైకోర్టు కలుగజేసుకొని చేయూత మహిళలకు బ్యాంకు ఖాతాల్లో 18700 రూపాయిలు జమ చేయాలని ఆదేశించిన వెంటనే కొద్ది మందికి మాత్రమే జమ చేశారని మిగిలిన వారికి జమ చేయలేదని తెలిపారు. నూతన ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని 45 సంవత్సరాలు దాటిన చేయూత మహిళలందరికీ 18700 రూపాయిలు వెంటనే బ్యాంకు ఖాతాలో వెయ్యాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో రాష్ట్ర రాష్ట్రవ్యాప్తంగా బాధిత మహిళలందరితో ఆందోళన ఉధృతం చేపడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బంకురు సూరిబాబు, పి. రాజశేఖర్ మహిళలు బి. అరుణ, ఎస్. శాంతమ్మ, బి. పద్మ, పి. సుజాత, రెడ్డి ధమయంతి, గొర్లి సత్యవతి, బి. కళావతి డి. చింతల్లి, వై. రామలక్ష్మి తదితరులు ఉన్నారు.

బగ్గందొరవలస, తామరఖండిలో పారిశుధ్య నిల్వలు తొలగింపు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని బగ్గందొరవలస, తామరఖండి గ్రామాల్లో బుధవారం నాడు కాలువాల్లోని తీసినపారిశుధ్య నిల్వలు తొలగించారు.బగ్గందొరవలసలో గ్రామంలోని అన్ని వీధుల్లోని రోడ్లపైన గుమ్మిలను క్రషర్ బుగ్గివేసి పూడ్చారు. ప్రధాన రహదారి వద్ద కూడా క్రషర్ బుగ్గివేసి గుమ్మిలని కప్పారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డీ కుమార్ వర్మ, ఆర్డబ్ల్యూఎస్ జేఈ పవన్ కుమార్, సెక్రెటరీలు శ్రీనివాసరావు, పద్మావతిలు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండండి

డ్రగ్స్ రహిత సమాజం కోసం వాడవాడలా పోలీసుల ర్యాలీలు

విశాలాంధ్ర-పాలకొండ : దుర అలవాట్లకు దూరంగా ఉండాలని విద్య పట్ల ఇష్టాన్ని పెంచుకొని చక్కగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డి.ఎస్.పి జీవి కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి దుర్గగుడి జంక్షన్ వరకు పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల కాలేజీల విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నేటి యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండి చక్కగా చదువుకొని గురువులకు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మత్తుపదార్థాలకు ఆల్కహాలకు అలవాటు పడితే జీవితాలు చిన్నాభిన్నమవుతాయని దీనికారణంగా కుటుంబ వ్యవస్థలు దెబ్బతింటాయని అన్నారు. చట్టపరమైనటువంటి చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ ర్యాలీలో డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ చేద్దాం చెడు వ్యసనాలకుదూరంగా ఉందాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎం చంద్రమౌళి. ఎస్సై ప్రశాంత్ కుమార్ పోలీస్ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీతంపేట: మండల కేంద్రంలోడ్రగ్స్ రహిత సమాజం సృష్టించడం, యువతను డ్రగ్స్ నుండి రక్షించడం కోసం సీతంపేట ఎస్సై ఎం.జగదీష్ నాయుడు, దోనుబాయి ఎస్సై డి. అనిల్ కుమార్ అద్వర్యంలో తమ పోలీస్

స్టేషన్ల సిబ్బందితో పాటు, సీతంపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాల సిబ్బంది, విద్యార్థులు మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ లతో సీతంపేట గ్రామంలో ఎన్టీఆర్ పార్క్ నుండి సంత వరకు ర్యాలీ నిర్వహించారు. మీ పరిసర ప్రాంతాలు, విద్యాసంస్థలలో, డ్రగ్స్ వినియోగించే వారి గురుంచి పోలీస్ శాఖ వారికి 100 కు డయల్ చేయండి అని తెలుపుతూ, మెరుగైన సమాజం కోసం పోలీస్ వారితో చేతులు కలిపి డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడదాం, డ్రగ్స్ వద్దు %-% జీవతం ముద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించారు, డ్రగ్స్ ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం, సమాజంలో డ్రగ్స్ వాడకం తగ్గించడం మరియు యువతలో స్ఫూర్తి నింపడం కోసం ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అని ఎస్సై ఎం. జగదీష్ నాయుడు తెలిపారు.

సీతానగరం: కళాశాల విద్యార్థులు మత్తు పదార్థాలు వినియోగించడం వలన కలిగే అనర్థాలు,దుష్ప్రభావాలు గురించి వివరించి వాటికి దూరంగా ఉండాలని ఎస్సై రాజేష్ పిలుపునిచ్చారు. బుధవారంనాడు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాధకద్రవ్యాల నిరోధిక దినం

సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళాశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్యంగా విద్యార్థులు మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని,అటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం భారీర్యాలీను కూడా నిర్వహించి నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ దాలినాయుడు, ఎన్ఎస్ఎస్ పిఓ రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది సుజాత,పద్మ,బ్రహ్మాజీ, రమేష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు : మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మాదక ద్రవ్యల దినోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ తోపాటు నాలుగు రోడ్ల కూడలి వద్ద అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. స్థానిక ఎస్సై

రవీంద్ర ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు మరియు హై స్కూల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి స్థానిక స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో మానవహారంగా ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి వద్దు-భవిష్యత్తు ముద్దు, వీడాలి వీడాలి- గంజాయి మత్తు వీడాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంజాయి వల్ల ఎన్నో అనర్థాలు ఉన్నాయని, గంజాయి పండించడం, అమ్మటం రవాణా చేయడం, వంటివి చేసి తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని యువతకు అవగాహన పరిచారు. గంజాయి పై మారుమూల గ్రామాల ప్రజలకు విద్యార్థులే అవగాహనపరిచి గంజాయి నిర్మూలనకు సహకరించి గంజాయి మత్తును విడనాడాలని ఆయన పిలుపునిచ్చారు. గంజాయి గూర్చి భారీ ఎత్తున అవగాహన పరుస్తున్నప్పటికీ ప్రజలు గంజాయి జోలికి పోయి పట్టుపడితే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ రఫి జాన్ మాట్లాడుతూ.. ముఖ్యంగా యువత గంజాయి జోలికి పోయి తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, గంజాయి వల్ల జరిగే అనర్థాలు, నష్టాల గూర్చి తమ తల్లిదండ్రులకు విద్యార్థులు అవగాహన పరచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస బాబు వెలుగు ఏపీఎం దేవమంగా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి వరహాలమ్మ పంచాయతీ కార్యదర్శి గోపి, వివిధ శాఖల అధికారులు, పోలీసులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి : ప్రధాన మండల కూడలిలో సీఐ రుద్ర రాజు భీమ రాజు,ఎస్ ఐ రాము ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవ

ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పోలీస్‌స్టేషన్ కూడలి నుండి మారేడుమిల్లి పుర వీధుల్లో ఈ ర్యాలీ నిర్వహించారు. గంజాయి నిషేధిత గుట్కా మత్తు పదార్థాల జోలికి యువత వెళ్ళొద్దంటూ నిరసన తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ఏజెన్సీలో గంజాయి రవాణా అధికంగా జరుగుతుందని అలాంటి అక్రమ రవాణా కు యువత దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి రవాణా చేస్తున్నట్లు ఎవరికైనా అనుమానం వస్తే నేరుగా మమ్మల్ని సంప్రదించాలన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో గంజాయి రవాణాపై కట్టుదిత్తమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే మండలంలో పలుచోట్ల వాహనాల తనిఖీ కేంద్రాలనుఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కృష్ణ, హెడ్ కానిస్టేబుల్ రత్నం, పోలీస్ సిబ్బంది ఏపీ ఆర్ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గుమ్మలక్ష్మీపురం: యువత ఖైని గుట్కా సారాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ సూచించారు. ఎల్విన్ పేట పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం యువత మేలుకో, భవిత ను మలచుకో, డ్రగ్స్ ను వదులుకో డ్రగ్స్ రహితం సమాజం, సంక్షేమానికి సంకేతం అనే నినాదంతో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సిఐ మాట్లాడుతూ నేటి రోజుల్లో చాలామంది యువత చెడు వ్యసనాలు బానిసై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బావి భారత పౌరులుగా ఎదగవలసిన విద్యార్థులు, యువత చెడు వ్యసనాల కారణంగా అనారోగ్యం కొనితెచ్చుకుని మృత్యువాత పడుతూ కన్నవారి ఇంట విషాదం నింపుతున్నారని పేర్కొన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి. విలువైన జీవితాలను

కాపాడుకోండి అంటూ విద్యార్థులు ఎల్విన్ పేట నుండి గుమ్మలక్ష్మీపురం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్విన్ పేట, కురుపాం, నీలకంతాపురం ఎస్ఐ లు బిడ్డిక శివప్రసాద్, షణ్ముఖరావు, నీలకంతారావు , ఎపి ఆర్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ యుగంధర్ పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి : ప్రపంచ మారకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా రాజవొమ్మంగి పోలీసులు డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ

నిర్వహించారు, రాజవొమ్మంగి సిఐ సన్యాసి నాయుడు అధ్యర్యంలో ఈ కార్యక్రమంలో ప్రారంభమైంది, ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కలిపించారు,డ్రగ్స్ వాడకం వలన జీవితాలు,కుటుంబాలు ఏవిధంగా నాశనం అవుతాయో వివరించారు, అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిపి ప్రధాన కూడలిగుండా ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు, ఈ సందర్భంగా వారు డ్రగ్స్ వద్దు, ఆరోగ్యమే ముద్దు, గంజాయి వద్దు, మన దేశమే ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వెంకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

జి. మాదుగుల : అల్లూరి సీతారామరాజు జిల్లా సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా ఆదేశాలు మేరకు జి. మాదుగుల సీఐ రమేష్ అధ్వర్యంలో

యాంటీ డ్రగ్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. మన్యంలో ప్రభుత్వం ద్వారా అనేక రకాలు అయినటువంటి అంతర్ పంటలు సాగు చేసుకోవడానికి వీలు కుదిరే విధంగా మన్య వాసులు అందరికీ పోలీస్ శాఖ తరపున తగినంత సహాయం అందిస్తామని ఆయన అన్నారు అదేవిధంగా. . గిరిజనులు గంజాయి పండించడం , రవాణా చేయటం, సారాయి తయారు చేయుట, అమ్మడం దూరంగా ఉండాలని అంతేకాకుండా మన గ్రామం పేరు మన ఊరు పేరు మన జిల్లా పేరుని ఉన్నతి స్థానాల్లో ఉంచాలంటే మన అందరం ఒక మాట మీద నిలబడి గంజాయి సాగు చేయుట, పండించుట చేయవద్దు అని ఈ సందర్భంగా ఆయన.ప్రమాణం చేయించారు యావత్ యువతని బంగారు భవిష్యత్తులో నడిపించాలంటే మనమందరం ఈ సభా వేదికగా ప్రమాణం చేస్తున్నామని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి.మాదుగుల %ాూూాూ =×% రమణ మరియు జి మాదుగుల పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

వి.ఆర్.పురం : మత్తుమాదక ద్రవ్యాలకు నేటియువత విద్యార్థులు! దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానికఎస్సై కె నాగరాజు వివరించారు. బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, జాతీయమత్తు మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, జిల్లా ఎస్పి వారి ఆదేశాల మేరకు బుధవారం, మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఆధ్వర్యంలో భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు.మత్తు మాదక ద్రవ్యాలతో యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని

వివరిస్తూ విద్యార్థులు నినాదాలు చేశారు. అనంతరం విఆర్ పురం ఇందిరా సెంటర్ ఆవరణలో ఉపాధ్యాయులు విద్యార్థులు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు మాదక ద్రవ్యాల వినియోగంపై వాటి నివారణకు వాటి వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, ఎస్సై కె నాగరాజు విద్యార్థులకు మత్తు మాదక ద్రవ్యాల జాతీయ దినోత్సవ విశిష్టతను వివరించారు. ఈనాటి యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదనీ అన్నారు ధూమపానం, మద్యపానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలనిసూచించారు. నల్లమందు, మార్ఫిన్,వీటికి అలవాటు పడిన విద్యార్థులు, యువకులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నిర్భాగ్యులౌతున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఒక్కసారి మత్తుకు బానిసలైతే!మీబంగారు భవిష్యత్తును మీరే నాశనం చేసుకున్నవారౌతారని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో, జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ, ఏ ఎస్సై రాధాకృష్ణ పోలీస్ సిబ్బంది. విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాచిపెంట... మండల కేంద్రమైన పాచి పెంట లో ఎస్ఐ నారాయణరావు ఆద్వర్యంలో డ్రగ్స్ రహిత ర్యాలీ బుధ వారం

నిర్వహించారు. పాచి పెంట మెయిన్ రోడ్డు గుండా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నారాయణరావు మాట్లాడుతూ మత్తు పదార్థాలు పై పలువురికి అవగాహణ కల్పించాలని కోరారు. మత్తు పదార్థాలు విక్రయాలు పై 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. యువత ఎక్కువగా మత్తు పదార్థాలు బారిలో పడి ఆరోగ్యాన్ని పాడుచేసుకుంటాన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

49

అనంతగిరి... అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎస్పీ ఉత్తర్వులు మేరకు

అంతర్జాతీయ అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అనంతగిరి పోలీసు వారు ఆధ్వర్యంలో అనంతగిరి జూనియర్ కాలేజ్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తూ మత్తు పదార్థలకు బానిస అవ్వవద్దు మీ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు, గంజాయి వద్దు భవిష్యత్తు, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి. అంటూ నినాదాలతో అనంతగిరి జూనియర్ కాలేజ్ నుండి అనంతగిరి మెయిన్ రోడ్డు వైఎస్సార్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సై, ఏఎస్ఐ రాజం నాయుడు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్'కు వ్యతిరేకంగా జులై 1న నిరసన దినం

మావోయిస్టు ఏవోబీ స్పెషల్ జోనల్ కమిటీ

విశాలాంధ్ర-జి.మాదుగుల : భారత ప్రజలపై పాలకవర్గాలు అమలు చేస్తున్న 'ఆపరేషన్ కగార్'కు వ్యతిరేకంగా జులై 1న ప్రపంచ నిరసన దినాన్ని పాటించాల్సిందిగా ఐసిఎస్పిడబ్ల్యుఐ(ఇంటర్నేషనల్ కమిటీ ఫర్ ద సపోర్ట్ ఆఫ్ పీపుల్స్ వార్ ఇన్ ఇండియా) ఇచ్చిన పిలుపును విజయవంతం చేయాల్సిందిగా సిపిఐ మావోయిస్టు ఆంధ్ర ఒరిస్సా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శి గణేష్ కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటన ద్వారా మాట్లాడుతూ ఏఓబీ జోన్ వ్యాపితంగా జులై 1న నిరసన దినాన్ని పాటించాలన్నారు. భారతదేశంలో మావోయిస్టు విప్లవోద్యమంపైన, పీడిత ప్రజలపైన పాలకవర్గాలు 'కగార్' పేరుతో కొనసాగిస్తున్న కర సైనిక దాడులనూ, నరసంహారాన్నీ, మారణకాండను తీవ్రంగా ఖండిస్తూ నిరసన దినంగా పాటించాలన్నారు. ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంతం జులై1న వివిధ రూపాలలో నిరసన ప్రదర్శనల నిర్వహించాల్సిందిగా ఏఓబీ ఎసీడ్బీ ప్రజలకూ, ప్రజాస్వామికవాదులకూ, విద్యార్థి, మేధావులకు విజ్ఞప్తి చేస్తుందన్నారు. భారతదేశంలో 5 దశాబ్దాలుగా కొనసాగుతున్న మావోయిస్టు విప్లవోద్యమాన్ని నిర్మూలించేందుకు భారత పాలకవర్గాలు ఆపరేషన్ 'కగార్' పేరుతో విప్లవ ప్రతీఘాతుక వ్యూహాత్మక సైనిక క్యాంపెయిన్ను 2024 జనవరి నుండి ప్రారంభించాయని, గత 6 నెలలుగా కొనసాగుతున్న ఈ దాడిలో దండకారణ్య ప్రాంతంలో ఇప్పటి వరకు 6 నెలల పసి పావ నుండి 60 ఏళ్ళ వయో వృద్ధుల వరకు మొత్తంగా 132 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. వీరిలో వివిధ స్థాయిల మావోయిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పీఎల్జీఏ యోధులు, సంఘ నాయకులు, మిలీషియా, సాధారణ ప్రజలు ఉన్నారు. ఈ కరమైన సైనిక దాడులను నరసంహారాన్ని తీవ్రంగా ఖండిస్తూ భారత ప్రభుత్వం తక్షణమే ఆపరేషన్ 'కగార్'ను నిలిపివేయాలనీ, దండకారణ్యంలో శాంతిని నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ అమెరికా, యూరప్, దక్షిణ అమెరికా, ఆఫ్రికా తదితర దేశాలలో ప్రగతిశీలురు, ప్రజాస్వామికవాదులు, వివిధ విప్లవ పార్టీలు, విప్లవ సంస్థలు, వివిధ రూపాలలో తమ నిరసనలను తెలియజేస్తున్నారన్నారు.

భారతదేశం లోపల కూడా వివిధ విప్లవ పార్టీలు, ప్రజాస్వామికవాదులు, జర్నలిస్టులు, రచయితలు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, లాయర్లు, మేధావులు ఆపరేషన్ 'కగార'కు వ్యతిరేకంగా సభలు, సమావేశాలు, నిరసన ప్రదర్శనలు, బంద్లు నిర్వహిస్తున్నారని, ఛత్తీస్‌ఘడ్ లో కార్పొరేటీకరణను నిలిపివేసి, సైనిక క్యాంపులను ఎత్తివేయాల్సిందిగా, ప్రజలపై కరమైన దాడులనూ, నరసంహారాన్ని తక్షణమే నిలిపివేయాల్సిందిగా మావోయిస్టు పార్టీతో ప్రభుత్వం శాంతి చర్చలు జరపాల్సిందిగా డిమాండ్ చేస్తూ వివిధ రూపాలలో ఉద్యమిస్తున్నారన్నారు.

ఘనంగా పైడిమారమ్మ అనుపోత్సవం

విశాలాంధ్ర-కురుపాం : గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న కురుపాం గ్రామ దేవత శ్రీ పైడితల్లి అమ్మవారి పండుగ అనుపోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు.ఉదయం ప్రధాన ఆలయం నుండి మేళతాళాలతో గ్రామస్థులు ఊరేగింపు గా సబ్ స్టేషన్ వెనుక ఉన్న వనంగుడి కి అమ్మవారి ఘటాలను తీసుకుని వెళ్లి అనుపోత్సవం ఘనంగా చేపట్టారు. ఊరంతా భారీ జన సందోహంతో కిక్కిరిసి పోయింది. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈసందర్భంగా కురుపాంకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కొత్త కోట రవికుమార్ పైడితల్లి అమ్మవారి నూతన విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

విజయ్‌చంద్రకు ఘనస్వాగతం పలికిన టిడిపి, బిజెపి, జనసేననేతలు

లచ్చయ్యపేట నుండి పార్వతీపురం వరకు ఊరేగింపు

విశాలాంధ్ర -సీతానగరం/పార్వతీపురం/బలిజిపేట : పార్వతీపురం శాసనసభ్యులు బోనెల విజయ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా పార్వతీపురం నియోజకవర్గంకు బుధవారంరావడంతో సీతానగరం మండలం లోని లచ్చయ్యపేట వద్దకు నియోజకవర్గంలోని మూడు మండలాల నుండి టిడిపి, జనసేన, బిజెపినాయకులు కార్యకర్తలు అభిమానులు, మహిళలు, శ్రేయోభిలాషులు చేరుకొని ఘనస్వాగతం పలికారు. నియోజకవర్గ నేతలంతా విజయ్‌చంద్రకు పూలమాలలువేసి, దుశ్శాలువాలు కప్పి ఘనస్వాగతం పలికారు. లచ్చయ్యపేటలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అక్కడ ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ గురువారం నాడు త్రాగునీటి సమస్యపై నియోజకవర్గస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు. అక్కడ నుండి బయలుదేరి అంటిపేట, కాసాపేట చినబోగిల, సీతానగరం, అప్పయ్యపేట, జోగంపేట, గుచ్చిమి, మరిపివలస, నరిసిపురం, వైకెఎం, వెంకమ్మపేటగోలీలు మీదుగా పార్వతీపురం పాత బస్‌స్టాండ్ వద్దకు చేరుకుని అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేశారు. అక్కడ కార్యకర్తలను, ప్రజలనుద్దేశించి మాట్లాడారు. అనంతరం పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు బార్నాల సీతారాం, సాల హరిగోపాల్, పెంట సత్యంనాయుడు, రౌతు వేణుగోపాలనాయుడు, వంజరాపు గుంపస్వామి నాయుడు, జయబాబు, కందుకూరి ప్రభాకరరావు, రవికుమార్, మజ్జి వెంకటేష్, గొరజాన చంద్రమౌళి, నారాయణరావు, పెంకి వేణుగోపాలనాయుడు,నాని, రవి జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. పార్వతీపురం సీఐలు రవికుమార్, కృష్ణారావు ఆధ్వర్యంలో సీతానగరం పార్వతీపురం ఎస్ఐలు రాజేష్,దినకర్, పోలీస్ సిబ్బంది దగ్గరుండి ట్రాఫిక్ క్లియర్ చేయించారు. బలిజిపేటలో ఘనసత్కారం: ఎమ్మెల్యే విజయ్ చంద్రకు బలిజపేట మండలంలో ఘనంగా సత్కరించారు. మేళతాళాలతో ఊరేగింపు నిర్వహించి, ఆయనకు ఘన స్వాగతం పలికారు. భారీ ఎత్తున ఆయనకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బలిజిపేట,సీతానగరం ఎస్సైలు పాపారావు, రాజేష్ లఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనల చోటుచేసుకోకుండా బందోబస్తును నిర్వహించారు.

నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షం

ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందేటట్లు చూడండి
పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన తెదేపా పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ ఈశ్వరి

విశాలాంధ్ర-చింతపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రజలకు పారదర్శకంగా అందేటట్లు ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు కృషి చేయాలని మాజీ శాసన సభ్యురాలు, తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో బుధవారం చింతపల్లిలో ఏర్పాటుచేసిన తెదేపా అత్యవసర సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడం రాష్ట్ర ప్రజలకు శుభ పరిణామం అన్నారు. అనుభవం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి కావాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రజలంతా ఎన్డీఏ కూటమి విజయానికి కృషి చేశారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం జూలై నెలలో రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సామాజిక పెన్షన్ దారులకు 7వేల రూపాయలు

అందజేయడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో అన్న క్యాంటీన్ వంటి కార్యక్రమాన్ని పునరుద్ధరించి ప్రతి ఒక్కరికి ఆకలి తీర్చే కార్యక్రమం తీసుకురావడం సంతోషకరమన్నారు. అదేవిధంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, మెగా డీఎస్సీ పై సంతకం చేయడం రైతులకు, నిరుద్యోగులకు వరాలన్నారు. జూలై నెలలో అందించే సామాజిక పెన్షన్ తోపాటు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు చేరువ చేసేందుకు ఎన్డీఏ కూటమి (తెదేపా, బీజేపీ, జనసేన) కృషి చేయాలని పార్టీ శ్రేణులకు ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, అధికారులతో పాటు ఎన్డీఏ కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలకు కూడా సమాచారం అందించి వారిని కూడా కార్యక్రమాలలో భాగస్వాములను చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమాలలో తెదేపా నాయకులు పెదిరెడ్ల బేతాళుడు, కోడా సురేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనంద్, అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణ్, లోతుగెడ్డ సర్పంచ్ చింతల్ల సునీల్, సరమండ శ్రీధర్, అర్జున్, సేవా ఈశ్వరమ్మ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయం ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి చిత్రపటాలు అందజేత

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక మండలం నెల్లిపాక నందుగల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ వారి కార్యాలయం నందు ఇన్చార్జ్ ఎఈ రాజ్ కపూర్‌కి సీనియర్ నాయకులు పాటి చలపతిరావు , ముఖ్యమంత్రి , చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను అందించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కిలారి వెంకటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ రావి మాధవరావు , జిల్లా తెలుగు యువత నాయకులు నలజాల శ్రీకాంత్ సీనియర్ నాయకులు బోల్ల పుల్లయ్య ఐటిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బాచినేని శ్రీకాంత్ దుద్దుకూరు రాము, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జూలై 10న ఆదిభట్ల కైలాసం వర్ధంతి

విశాలాంధ్ర-బెలగాం : శ్రీకాకుళ గిరిజనోద్యమ నిర్మాతలు, సారథులు కా. వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం వర్ధంతి సభను జూలై 10వ తేదీన పార్వతీపురం ఎన్జీఓ హెరాంలో నిర్వహిస్తున్నట్లు ఎఐసిసిటియు రాష్ట్ర నాయకులు డి. శ్రీనివాస్ తెలిపారు. స్థానిక గూడ్స్ షెడ్ రోడ్డులోగల సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో అయ్యర్ల జిల్లా కార్యదర్శి పి. సంగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ తెల్ల దొరల నుండి నల్ల దొరలకు అధికారం వచ్చిన రెండు దశాబ్దాలకు శ్రీకాకుళ ఉద్యమం తుపాకి పట్టవలసిన పరిస్థితులు నాడు తటస్థించినావని, ఒక దశాబ్దం ముందే స్వాతంత్ర్యం ప్రజల ఆకాంక్షలైన భూమి, భుక్తి సమస్యలను పరిష్కరిస్తుందని ఆశించిన ప్రజలకు అవి ఎండమావిగా తేలినవని, గిరిజన ప్రజలు అప్పులు పాలై దగా చేయబడి భూములు కోల్పోయారని అన్నారు. తాము సాగు చేసిన భూముల్లో తాము పాలేర్లుగా పనిచేయడం 10, 20 రూపాయలు తెచ్చిన అప్పుకే తరతరాలు పాలేర్లుగా చాకిరీపని చేయవలసి వచ్చేదని, వీటికి తోడు అడవిపై ఆధారపడి అటవీ ఉత్పత్తులు సేకరించటానికి ఫారెస్టు అధికారుల జులుం, దోపిడీలకు గిరిజనులు గురికావలసి వచ్చేదని, పండించిన పంటలు, సేకరించిన అటవీ ఉత్పత్తులు అమ్ముకోవడంలో తమకు అవసరమైన సరుకులు కొనుక్కోవడంలో తప్పుడు తూనికలు, మారకంలో ధారుణంగా దగా చేయబడేవారన్నారు. ఇటువంటి పరిస్థితులు నెలకొని వున్న సమయంలో 'కొండబారిడి' మాష్టారుగా పేరు గాంచిన వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసంలు గిరిజన పిల్లలకు చదువు నేర్పటానికి పర్వత ప్రాంతాలలో ఉపాధ్యాయులుగా నియమించబడ్డారన్నారు. వారుభయులు పిల్లలకు చదువు చెబుతూనే అక్కడ జరుగుతున్న పరిస్థితులను గమనించారని, ఆ పరిస్థితులు వారి హృదయాలను కదిలించాయని, వారి మనసుల్లో కళ్ళోళ్ళాన్ని రేపాయని, ఈ గిరిజనులను ఆదుకోవాలని, అన్యాయాలను ఎదిరించాలని నిర్ణయించుకున్నారన్నారు. అనుకున్నదే తడవు తెల్ల గుడ్డలు చూస్తే పారిపోయే గిరిజనులతో కలసిపోయి, వారిని సమీకరించి సంఘాలు కట్టి చైతన్యం కలుగజేసారన్నారు. అక్కడ జరుగుతున్న పరిస్థితులను అధికారులకు నివేదించారని, అధికారుల నిర్లప్తత తప్ప గిరిజనులకేమీ ఒరగ లేదని, పై పెచ్చు పోడు భూములను సాగు చేస్తున్నారని వారిపై తప్పుడు కేసులు మోపారన్నారు. ఆ విధంగా పెరుగుతున్న గిరిజనుల చైతన్యాన్ని నిలువరించాలని అనుకున్నారని, సంఘాలు విస్తృతమై, పోరాటాలు ఉధృతమయ్యే సరికి ఆ ఉద్యమ నాయకులైన వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసంలకు ఉద్యమం కావాలా, ఉద్యోగం కావాలా అని తేల్చుకోమని ప్రభుత్వం తాఖీదులిచ్చిందని, ఉద్యోగాలను వదిలి ఉద్యమాన్నే తమ బాటగా ఎంచుకున్నారీ జంట విప్లవకారులన్నారు. ఉద్యమం పెరిగి 1967 అక్టోబరు 31న గిరిజన మహాసభ మొండెంఖల్లులో జరుప తలపెట్టిందని, ఆ మహాసభకు తండోప తండాలు గిరిజనులు దండ్లుగా కదలడంతో బెంబేలెత్తిన భూస్వామ్య వర్గాలు గిరిజనులను చెదరగొట్టడానికి మాటు వేసి కాల్పులు చేస్తే కా. కోరన్న, మంగన్నలు నేలకొరిగారని, హంతకులు మీద కాకుండా దీనికి సాకుగా తీసుకుని గిరిజనుల మీద వారి నాయకులు మీద కేసులు నమోదు చేసిందని ఆ విధంగా గిరిజనుల ఉనికికే ప్రమాదం వచ్చిందిని తన ఉనికి కోసం గిరిజన రైతు సాయుధులైనారని, ఆ పోరాటాన్ని ముందుండి కా. వెంపటాపు సత్యం, కైలాసంలు నడిపారని, ఆ నాయకులను ప్రభుత్వం 1970 జూలై 10వ తేదీన పట్టుకుని హత్య గావించిందన్నారు. నాడు ఏ సమస్యలయితే శ్రీకాకుళ ఉద్యమం ముందుకు తెచ్చిందో అవి ప్రజా సమస్యలు కాని, విప్లవోద్యమ సమస్యలు కాని అపరిస్కృతంగా వున్నాయని రూపం మారింది తప్ప సమస్యలు సమసి పోలేదని, ఏవిధంగా కా. సత్యం, కైలాసంలు అంకితమైనారో వారి స్ఫూర్తిని అందుకుని వారికి, పోరాటంలో అమరులైన వారందరికీ జోహార్లర్పిస్తూ ప్రజలను సంఘటితం చేయటానికి పునరంకిత మవుదామన్నారు. ఈసందర్భంగా వారి వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పాలకొండ, వీరఘట్టం మండల కార్యదర్శులు బెజ్జపరపు వెంకటరమణ, బేతాల రమేష్, ఎఐసిసిటియు పార్వతీపురం మండల కార్యదర్శి అజ్జరాపు దామోదర్ పాల్గొన్నారు.

చంద్రబాబుది పెద్ద కొడుకు పాత్ర

అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ సుపరిపాలన మంత్రి గుమ్మిడి

విశాలాంధ్ర-సాలూరు: అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో అందించి రాష్ట్రం లో పరిపాలన స్వర్ణయుగం చేస్తారని స్త్రీ.శిశు సంక్షేమ శాఖ మంత్రి,గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి. సంధ్యారాణి అన్నారు. బుధవారం సాయంత్రం తన నివాసంలో సాలూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రాన్ని స్వర్ణయుగం చేసే దిశగా చంద్రబాబు ప్రయత్నం చేస్తున్నారన్నారు.అందులో భాగంగా తొలి ఐదు సంతకాలు పెట్టారన్నారు.ఉద్యోగం,ఉపాధి,సంక్షేమం, వ్యవసాయం, నైపుణ్యం తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించారన్నారు. సిఎం బాధ్యతలు చేపట్టిన వెంటనే తొలిసంతకం మెగా డిఎస్సీని ప్రకటిస్తూ సంతకం చేశారన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక యువత ఆందోళన చెందుతున్న నేపథ్యంలో 16,347 టీచర్ పోస్టులు భర్తీకి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో యువతకు ఇచ్చిన మాట నిలబెట్టు కున్నారన్నారు.రైతులు ఆందోళనకు గురయ్యే విధంగా ఉన్న ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దుచేస్తూ రెండవ సంతకం చేశారన్నారు. తాత తండ్రుల నుండి వారసత్వ సంపదగా వస్తున్న భూమి పై హక్కు కోల్పేయాలా ఉన్న చట్టాన్ని రద్దు చేస్తూ రెండవ సంతకం చేయడం రైతులు ఊపిరి పీల్చుకున్నారన్నారు. రైతులకు చెందిన భూహక్కు పత్రాలపై,సర్వే రాళ్ళపై జగన్ ఫోటోలు ఉండటం ప్రజలను ఒకింత ఆందోళనకు గురిచేసిందన్నారు. పేదలకు ఫించన్ మొత్తాన్ని 3 వేల నుండి 4వేలకు పెంచుతూ ఫైల్ పై సంతకం చేశారు. పెంచిన మొత్తాన్ని ఏప్రిల్ నుండి అందజేస్తామన్నారు.దీనితో జూలై నెల ఒకటవ తేదీన సాధారణ ఫించన్ 4000లతో పాటు ఏప్రిల్ నెల నుండి జూలై నెలవరకు పెంచిన మొత్తం మూడువేలను కలిపి 7వేల రూపాయలు జూలై నెలలో అందజేయనున్నట్లు వికలాంగులకు 6 వేలరూపాయలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి 10 వేల రూపాయలు పూర్తిగా మంచానబారిన పడినవారికి 15 వేల రూపాయలు ఫించన్ అందజేసి పెద్దకొడుకు పాత్ర పోషిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ చేసి పేదలు మరియు వివిధ కారణాలతో పట్టణాలకు వచ్చిన ప్రజలకు, కూలీలకు తక్కువ ధరకే రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని అందించే ఉద్దేశంతో పునరుద్ధరణ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. అదేవిధంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు మరియు యువతలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు నైపుణ్య గణన చేసేందుకు వీలుగా స్కిల్ సెన్సెస్ పై ఐదో సంతకం చేశారన్నారు. వీటన్నిటితో రాష్ట్రం ప్రగతి సాధిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో సాలూరు, పాచిపెంట, మక్కువ, మెంటాడ మండలపార్టీ అధ్యక్షులు ఆముదాల పరమేష్, పిన్నింటి ప్రసాద్ బాబు, గుళ్ల వేణుగోపాల్, వెంకటనాయుడు,పట్టణ పార్టీ అధ్యక్షుడు నిమ్మాది చిట్టి మరియు సీనియర్ నాయకులు పిన్నింటి ఈశ్వరరావు, మత్స శ్యాం, కూనిశెట్టి భీమ, కరిబుగత. భాస్కరరావు, ఆముజూరి శ్రీనివాసరావు, అప్పికొండ యుగంధర్, కనినబోయిన వెంకటరమణ బందాపు సతీష్ తదితరులు హాజరయ్యారు.

స్వచ్ఛమైన గిరిజన ప్రాంతంలో సేవలందించడం అదృష్టం

- జిల్లా కలెక్టర్కు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు
- పక్కా వ్యూహంతో ఎన్నికలు విజయవంతం
- అందరి సహకారంతో విధులు- కలెక్టర్ ఎం.విజయ సునీత

విశాలాంధ్ర-పాడేరు : స్వచ్ఛమైన గిరిజన ప్రాంతం అందమైన ప్రకృతి ఒడిలో సేవలందించడం అదృష్టంగా భావిస్తున్నానని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట్ అధ్యక్షతన బదిలీపై వెళుతున్న జిల్లా కలెక్టర్ను అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, రెవెన్యూ అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విజయం ప్రజాస్వామ్య విజయమని, ఎన్నికల సంఘం విజయమని పేర్కొన్నారు. అందరి సహకారంతో పక్కా వ్యూహంతో ఎన్నికల విధులను విజయ వంతంగా నిర్వహించామని చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా సువిశాలమైనదని అమ్మవారి ఆశీస్సులతో సేవలందించానని అన్నారు. నాలుగు నెలలు అధికారులతో పని చేసానని, ప్రజలకు సేవలందించ లేకపోయానన్నారు. పొలిటికల్ పార్టీలు, పాత్రికేయులు చక్కని సహకారం అందించారని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో సామాజిక పింఛన్లు, వైద్యపరమైన సేవలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపామన్నారు. నాలుగు నెలలు నాలుగు వారాలుగా గడిచిపోయాయని చెప్పారు. జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు ఎన్నికల సమయంలో చక్కని సహకారం అందించారని పేర్కొన్నారు. అమ్మవారి జాతరను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయ వంతంగా నిర్వహించగలిగానన్నారు. జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా ఎన్నికలు నిర్వహణలో జిల్లా కలెక్టర్ అండగా నిలిచి నిరంతరం సహకారం అందించారని చెప్పారు. ఎప్పటికప్పుడు సూచనలు చేసేవారని చెప్పారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు కలెక్టర్ ఆదేశాల మేరకు జరిగిందన్నారు. పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం రంపచోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నాయకత్వంలో ఎన్నికలను విజవంతం చేసామన్నారు. రంపచోడవం సబ్ కలెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ నిరంతరం సలహాలు సూచనలు ఇస్తూ కలెక్టర్ అందించిన సహకారంతో ఎన్నికలను విజయవంతం చేసామన్నారు. పాడేరు సబ్ కలెక్టర్ ధాత్రి రెడ్డి మాట్లాడుతూ భౌగోళికంగా అతిపెద్ద జిల్లా, సెక్యూరిటీ సమస్యలున్నప్పటికి సార్వత్రిక ఎన్నికలను, మోదకొండమ్మ అమ్మవారి జాతరను విజయవంతం చేసారన్నారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఆర్ డి ఓ చైతన్య, ఎస్పీ ధీరజ్, డి. ఆర్. ఓ బి. పద్మావతి, ఎస్ డిసిలు వి.వి. ఎస్. శర్మ, భవాని, గిరిజన సంక్షేమశాఖ ఇ ఇ డి.వి. ఆర్.ఎం.రాజు, డి.ఆర్.డి.ఏ పి.డి. మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా, జిల్లా వ్యవసాయాధికారి నంద్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకలు ఐ. కొండలరావు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటా : ఎమ్మెల్యే శిరీష దేవి

విశాలాంధ్ర-గంగవరం : నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి అన్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆమె రంపచోడవరం నుండి రాజవొమ్మంగి వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గంగవరంలో వై జంక్షన్ లో ఉన్న హనుమాన్ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో తనకు ఎక్కువ మెజార్టీ వచ్చిందని ఎందుకు సహకరించిన కూటమి నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అన్ని మండలాల కంటే గంగవరం మండలాన్ని ప్రత్యేకంగా తీసుకుని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు. పార్టీలకతీతంగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానన్నారు. మండలం నుండి ఏ వ్యక్తికి ఏ పని వచ్చిన చిటికలో చేసి పెడతానని ఆమె హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలోజనసేన, బిజెపి, టిడిపినాయకులు, ఎంతో కష్టపడ్డారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు. ప్రతి గ్రామాన్ని సందర్శించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడుపాము అర్జున, మండల అధ్యక్షుడు సారపు పోతురాజు దొర, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కే సిద్దు మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ పలువురు నాయకులు కార్యకర్తలు, అభిమానులుపాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగత సత్కారాలు, సన్మాన కార్యక్రమం

విశాలాంధ్ర-బలిజిపేట : పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర మొదటిసారి బలిజిపేట మండలానికి బుధవారం సాయంత్రం రావడంతో మేళ తాళాలతో, డప్పులతో, పటాస్ సామాగ్రితో, పూలదండలతోభారీ ఎత్తున టిడిపి, జనసేన నాయకులు, అభిమానులు, మహిళలు, యువతపెద్ద ఎత్తున పాల్గొని ఘనస్వాగతం పలికారు. బర్లి, మిర్తివలస, వెంగాపురం వేదుగా బలిజిపేట మండల కేంద్రంకు చేరుకున్న ఎంఎల్ఏకు అక్కడ ఘన సన్మానం చేశారు. ఈసందర్భంగా కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. మండల టీడీపీ నాయకులు పెంకి వేణుగోపాల నాయుడు, రామ్మోహన్ నాయుడు, గుంప సత్యం నాయుడు, పెదపావినాయుడు, సాదు రాంబాబు, బూరాడ రామ్మోహనరావు, సోము వెంకటరమణ, ఏగిరెడ్డిరెడ్డి నారాయణరావు(నాని), తేనె జగన్మోహన రావు, శంబాన గౌరునాయుడు, బాబ్జి, మర్రాపు లక్ష్మిసూర్యనారాయణ, జనసేనకు చెందిన పాలూరు బాబు తదితరులు పాల్గొన్నారు.

కాఫీ మొక్కల పెంపకంలో గిరి రైతులు మెళకువలు పాటించాలి

కాఫీ తోటల పెంపకంపై గిరి రైతులకు శిక్షణ.
చింతపల్లి కాఫీ సహాయ విస్తరణ అధికారి ధర్మరాయ్

విశాలాంధ్ర-చింతపల్లి : గిరి రైతులు కాఫీ మొక్కలు పెంచుకోవడంలో మెలుకువలు పాటించాలని చింతపల్లి కాఫీ సహాయ విస్తరణ అధికారి ధర్మరాయ్ అన్నారు. మండలంలోని కొత్తపాలెం పంచాయతీ జున్నుల గ్రామంలో కాఫీ రైతులతో బుధవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. కాఫీ తోటలు పెంపకంపై శిక్షణ ఇచ్చి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి రైతులు గతంలో కాఫీ మొక్కలు పెంచుకుని ప్రస్తుతం కాఫీ ఫల సాయం పొందుతున్నారని, ఆ కాఫీ మొక్కలకు పురుగు పట్టి చెట్టు చనిపోతే, చనిపోయిన కాఫీ మొక్క స్థానంలో కొత్తగా కాఫీ మొక్కలు పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. అదే క్రమంలో పాత మొక్కలలో పురుగు పట్టి కాఫీ కొమ్మలు ఎండిపోయి ఉంటే వాటిని కూడా తొలగించాలన్నారు. కాఫీ మొక్కలపై పురుగు పట్టకుండా ప్రతి ఏట కాఫీ నివారణ మందులు పిచికారి చేయాలన్నారు. కాఫీ మొక్కలు ఎప్పటికప్పుడు శుభ్రపరచుకుంటే దిగుబడి ఆశాజనకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాఫీ ఫీల్డ్ కన్సల్టెంట్స్ అధికారులు, సి ఎల్ డబ్ల్యు కాఫీ లైజన్ వర్కర్స్, శిక్షణ పొందిన కాఫీ రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవిని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ఎటపాక : రంపచోడవరం నియోజకవర్గంలో టీడీపీ జెండా వేగిరింది.రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి శాసనసభలో ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకొని రంపచోడవరంలో అడుగు పెట్టిన సందర్భంగా నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి మువ్వా శ్రీనివాస్,ఎటపాక మండల అధ్యక్షులు పుట్టి రమేష్‌బాబు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవి కుమార్,ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పెద్దినేని వెంకటేశ్వర్లు, గోసుల వీర్రాజు ముత్యం సురేష్ తదితరులు విజయోత్సవ ర్యాలీ లో పాల్గొని, మిరియాల శిరీష దేవి గారిని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువా సన్మానించారు.

రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహిద్దాం : ఎమ్మెల్సీ విక్రాంత్

విశాలాంధ్ర-పాలకొండ : జగన్నాథ స్వామి రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహిద్దామని ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పేర్కొన్నారు.పాలకొండ నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం చైర్పర్సన్ యందవ రాధాకుమారి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ విక్రాంత్ మాట్లాడుతూ పాలకొండ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్రను వైభవంగా నిర్వహిద్దామని అన్నారు రథయాత్రకు అధిక సంఖ్యలో భక్తుల తాకిడి ఉంటుందని పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నగర పంచాయతీ అధికారులను,సిబ్బందిని ఆదేశించారు అలాగే కౌన్సిల్ సమావేశంలో చైర్ పర్సన్ దృష్టిలో ప్రతి అంశాన్ని తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి అందరము కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు పట్టణంలో ప్రధానమైనటువంటి సమస్యలు పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు కౌన్సిల్ సమావేశంలో చేపల చెరువుల వేలంపాటను రద్దు చేయాలని చైర్మన్‌తో సహా కౌన్సిలర్లు కోరారు.పలుఅంశాలను కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ హనుమంతరావు కమిషనర్ సర్వేశ్వరరావు మేనేజర్ జయరాం. కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు నగర పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలి

విశాలాంధ్ర -జి. మాడుగుల : మండల కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్‌లతో మండల విద్యాశాఖ అధికారి బాబురావు పడాల్, ఏటీడబ్ల్యూఓ తిరుపాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూలు కాంప్లెక్స్ పరిధిలో స్కూలు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ పాఠశాలలలో విస్తృతంగా తనిఖీలు చేసి ఉపాధ్యాయులందరూ సమయానికి పాఠశాలకు వస్తున్నారా లేదా పాఠశాలలో జరగవలసినటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయా లేదా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందా లేదా పలు అంశాలపై కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లతో ఇలా పలు అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా ప్రతి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ నెలకు 15 విజిట్లు చేసి విజిట్ రిపోర్టులను ఎంఈఓ ఆఫీస్ కి సమర్పించవలసిందిగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లకు ఈ సందర్భంగా వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎం బాలరాజు. హెచ్ఎం కె.అప్పలకొండ. హెచ్ఎం బి.రవిబాబు. హెచ్ఎం మరియు సిఆర్ఎంటిలు పాల్గొనడం జరిగింది.

కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన జెడ్.పి.చైర్మన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఇటీవల కాలంలో పార్వతీపురం మన్యం జిల్లా వైసిపి పార్టీ ఉపాధ్యక్షులు అయిన భీమవరపు కృష్ణమూర్తి అకాల మరణం చెందిన విశయం తెలుసుకున్న జడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు బుధవారం ములగ గ్రామానికి వెళ్లి దివంగత నాయకులు భీమవరపు కృష్ణమూర్తి చిత్ర పఠానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ ఒక మంచి నాయకుణ్ణి పార్టీ కోల్పోయింది అని విచారం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, ఏస్ జయమణి, మండలాల, పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, కొండపల్లి బాలకృష్ణ ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి, మండల, పట్టణ ప్రజా ప్రతినిదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడవద్దు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : తూకాలు తేడారాకుండా నిత్యవరాలు పంపిణీ చేయాలని తహాశీల్దార్ & ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సయ్యద్ మౌలానా ఫాజిల్, ఆదేశాలు జారీచేశారు.బుధవారం రేషన్ షాపుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల్లో తుకాల్లో తేడా రాకుండా పంపిణీ చేయాలని సూచించారు. తేడావస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు."మిడ్డే మీల్స్" రేషన్ అందించడం గురించి చర్చించారు. విధిగా రేషన్ షాపుల్లో ఉండాలని, లబ్ధిదారులకు (కార్డుదారులకు) అందు బాటులో ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎం.ఈ. ఓ.లక్ష్మీ నారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్, రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్, తదితరులు హాజరయ్యారు.

పిఎంపిలు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: గ్రామాలలో రోగులకు ప్రథమ చికిత్స అందించేందుకు అందుబాటులో ఉన్న పీఎంపీలు క్యాన్సర్ వ్యాధి పై కూడా అవగాహన కలిగి ఉండాలని జెమ్స్ ఆసుపత్రి వైద్యులు సూచించారు. బుధవారం పట్టణం లోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో పి.ఎం పి లకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ప్రతి వ్యక్తికి శరీరంలోని ఏదో ఒక భాగము ద్వారా క్యాన్సర్ వ్యాధి రావడం జరుగుతుందని ఈ వ్యాధి పట్ల రోగికి ధైర్యం చెప్పి సంబంధిత విభాగ వైద్యుల దగ్గరకు రోగిని తీసుకువెళ్లి వైద్యం అందించే విధంగా పి.ఎం.పి సభ్యులు సహకరించాలన్నారు.ప్రతి రోగికి ధైర్యమే సగం రోగాన్ని తగ్గిస్తుందన్న విషయాన్ని పీఎంపీలు గుర్తుంచుకోవాలన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ సందీప్, రవీంద్రనాథ్, కార్డియాలజీ వైద్యులు సాయి తేజ, విజయకుమార్, రేడియో ఆంకాలజీ డాక్టర్ వెంకటరమణ, నెఫ్రాలజీ వైద్యులు అంజలి, యూరాలజీ వైద్యులు విజ్ఞాన్, వివిధ రకాల వ్యాధులు నివారణ మార్గాలు గూర్చి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలోపి హెచ్ పి జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం, కార్యదర్శి నడిమింటి గోపాలనాయుడు, తులసీదాస్ పాపి నాయుడు, నిత్యానందం వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు జేమ్స్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో దోపిడిని అరికట్టాలి

విశాలాంధ్ర-బెలగాం : ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో యూనిఫామ్ మరియు బుక్స్ పేరుతో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా నాయకులు బుధవారం డిఈఓ కార్యాలయంలో ఎడికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి. రవికుమార్ మాట్లాడుతూ స్థానిక జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో బుక్స్ మరియు యూనిఫారం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిర్దేశించిన ఫీజు పట్టికను బేకాతర చేస్తూ ఇష్టానుసారంగా ఫీజు దోపిడీకి పాల్పడుతున్నారని, అనేక విద్యాసంస్థల్లో నోటీసు బోర్డులో కూడా లేకపోవడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పటిష్టంగా అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తున్న విద్యాసంస్థలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళనలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు హరికృష్ణ, మణికుమార్ పాల్గొన్నారు.

రాజకీయ కక్షతో గత వైసీపీ ప్రభుత్వం కూనేటి గ్రామ అభివృద్ధి గాలికొదిలేసింది

విశాలాంధ్ర-జీ.మాడుగుల : మండలం కూనేటి గ్రామంలో గత ఐదు సంవత్సరాలు అభివృద్ధికి దూరం అయిందని విద్యార్థి నాయకుడు వనుగు త్రినాధ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల సమయంలో వచ్చిన అప్పటి వైసీపీ నాయకులు తరువాత గ్రామంలో అభివృద్ధి గాలికొదిలేచారు మా గ్రామంలో గత రెండేళ్ల క్రితం దుద్దు సత్యనారాయణ (మన్యం గాయకుడు) తలపెట్టిన పాదయాత్రలో భాగంగా, మా గ్రామంలో బస చేసారు. కష్టాలు తెలుసుకున్నారు. ఆ కష్టాలు గతం లో అధికారుల దృష్టిలో పెట్టినా... నేటికీ ఫలితం లేదు. కారణం నేను మా ఊరిలో కొంతమంది తెలుగుదేశం పార్టీలో పనిచేయడమే అని తెలుస్తుంది. నాడు దుద్దు సత్యనారాయణ గారు చేసిన నిస్వార్థ పాదయాత్రకు, రాజకీయ స్వార్థం అన్నారు. నేడు ప్రజా సమస్యలు పాటల రూపంలో వివరిస్తుంటే డబ్బుకోసం అని హేళన చేశారు. అన్యాయాలను ప్రశ్నిస్తుంటే రౌడీ షీటర్ అంటున్నారు ఇలాంటి నీచమైన ఆలోచనలు మనలో ఉన్నంత కాలం అభివృద్ధి పక్కనపెడితే. అసూయా, ద్వేషంతో ఐక్యత కోల్పోతున్నాం అని అన్నారు. ప్రస్తుత టీడీపీ జనసేన బీజేపీ కూటమి ప్రభుత్వం అయినా మా గ్రామంలోఉన్న సాగు నీరు, సిసి రోడ్డు సమస్య పరిస్కారం చేయాలనీ వనుగు త్రినాథ్ డిమాండ్ చేశారు.

వారపుసంత ఆశీలు పాట నిర్వహణ

విశాలాంధ్ర-జిమాడుగుల : మండల బొయితిలి పంచాయితీలో మద్దిగరువు వారపుసంత ఆశీలు పాటను నిర్వహించినట్లు. ఈవోపీఆర్డి. డేవిడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దిగరువు. సంత ఆసీలు పాట 81,000 సిహెచ్. గణపతి అనే వ్యక్తి ఆసిడ్ కాంటాక్ట్ తీసుకోవడమైనది అని ఆయన తెలిపారు. అదేవిధంగా సంత నిర్వహించిన తర్వాత మరసటి. రోజు పరిశు భ్రం చేయించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఏవో వీరభద్రరావు. స్థానిక సర్పంచ్ మాలన్న పంచాయతీ సెక్రెటరీ నాయుడు. రవి శాస్త్రి. వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



విశాలాంధ్ర-సీతంపేట : సోమగండి అంగన్వాడీ కేంద్రంలో హ్యాండ్ వాషింగ్ క్యాంపెయిన్ మండల్ స్పెషల్ ఆఫీసర్ గిరిజన సంక్షేమ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింహాచలం ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో పిల్లలందరికీ చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని హ్యాండ్ వాష్ చేయించడం జరిగింది.నీరు కలుషితం కాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అందరికీ సందేశం ఇవ్వడం జరిగింది. డయేరియా మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా నివారణ చర్యలు అందరూ పాటించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పిల్లలు, పిల్లల తల్లితండ్రులు, ఐసీడీఎస్ పివో రంగలక్ష్మి, అంగన్వాడీ టీచర్ పరిమళ, అంగన్వాడి సిబ్బంది కీర్తన, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్, సచివాలయ మహిళా పోలీస్ యమున, చామంతి పాల్గొన్నారు.